మహబూబ్‌నగర్

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం : ఎంపీ

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పి.చంద్రయ్యకు మంజూరైన రూ.17వేలు, బోడ ఆనంద్‌కు మంజూరైన రూ.32వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ పోతుగంటి రాములు బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి.బాల్‌రెడ్డి

**వనపర్తి రాజీవ్ చౌక్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయు జిల్లా కార్యలయంలో రైతు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం 2వ వనపర్తి జిల్లా మహాసభలను జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో నేడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ హాజరవుతున్నారు. రైతులందరు ఈ మహాసభలకు వచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో జిల్లాలోని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని, పెండింగ్ ప్రాజెక్టులు, భూ నిర్వాసితులు, కనీస మద్దతు ధరలు ఇవ్వాలని ఇలాంటి అంశాలపై ఇలాంటి అంశాలపై ఈ మహాసభలో చర్చ జరుగుతుందని తెలిపారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వరాచారి, నాయకులు మద్దిలేటి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలి

## ఉన్నత పాఠశాలలో ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించాలి : కలెక్టర్ ఉదయ్‌కుమార్

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** విద్యార్థులకు అర్థవంతంగా బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లిలోని ఉన్నత పాఠశాల, బెక్కర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. తోటపల్లి ఉన్నత పాఠశాలలో ఎక్కువ శాతం ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయడంతో పాఠశాలలో తరగతులు ఎలా కొనసాగుతాయని ప్రధానోపాధ్యాయుడు విజయ్ భాస్కర్‌రెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. తరగతుల నిర్వహణ నిర్లక్ష్యం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కల్వకుర్తి నుంచి వెంటనే పాఠశాలకు రావాలని ఆదేశించారు. డీఈఓతో ఫోన్‌లో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో పర్యవేక్షణ ఎవరితో నిర్వహిస్తున్నారని అని ప్రశ్నించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలను ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పాఠశాలలకు హాజరు కాని, నిర్వహణ సరిగ్గా లేని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడుతూ వారికి చదవడం, రాయడం, గణితంలో ఏ మాత్రం పరిజ్ఞానం ఉందో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తరగతి సమయం పెంచడం, విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించి విద్యా ప్రమాణాలు పెంచేందుకు తీసుకోనున్న యాక్షన్ ప్లాన్‌ను సోమవారం లోగా పంపించాలని ఆదేశించారు. తోటపల్లి ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. 29లక్షల నిధులతో చేపట్టనున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే ఫలితాలు ఉంటా యన్నారు. జిల్లాలో తాను సందర్శించిన పాఠశాలల్లోనే ఉత్తమ పాఠశాల బెక్కర ప్రాథమిక పాఠశాల అని సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కష్టపడి విద్యార్థులకు మంచి బోధన అందిస్తు న్నారని, తమ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని గ్రామస్తులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, కల్వకుర్తి తహసీల్దార్ రాంరెడ్డి, మండల విద్యాధికారి బాసునాయక్ తదితరులు ఉన్నారు.



విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

## కొట్టుకుపోయిన కాజ్‌వే కల్వర్టుకు పునరద్ధరణ

**వెల్దండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఇటీవల భారీ వర్షాలు కురియడంతో ఎగువ నుంచి వాగులు పొంగి అలుగు పారడం తో భైరాపూర్ గ్రామ సమీపంలోని కల్వర్ట్ కాజ్‌వే శిథిలావస్థలో ఉండటంతో నీటి ఉధృతికి గూనలు కొట్టుకొనిపోయి కాజేవ్ పూర్తిగా కూలిపోయింది. వెల్దండ నుంచి చారకొండకు వెళ్లే ప్రధాన రహదారి రోడ్ల భవనాల శాఖ ఆధీనంలో ఉన్న కాజేవ్ కూలిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.9కోట్ల నిధులకై ప్రభుత్వానికి నివేధికను అందించారు. ప్రస్తుతం రాకపోకలు కొనసాగడానికి సర్పంచ్ దార్లకుమార్ ప్రత్యేక గూనలు తీసుకొచ్చి ఏర్పాటు చేసి మట్టితో చదును చేసి ప్రయాణానికి కల్వర్టును పునరద్ధరించారు. త్వరితగతిన కాజేవ్ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే సహకారంతో కూలిపోయిన కల్వర్ట్‌ను పునరద్ధరించామని, కల్వర్టు నిర్మాణానికి సహకరిం చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వర్టును పునరద్ధరించడంతో గ్రామ రైతులు సర్పంచ్ దార్లకుమార్‌ను సన్మానించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



సీసీ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించామన్నారు. 16వ వార్డులో హనుమాన్ నగర్ కాలనీల్లో రూ.10లక్షల వ్యయంతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సహచర కౌన్సిలర్లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. వార్డు నెం.22లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 18వ వార్డులో సీసీ డ్రైన్, సీసీ స్లాబ్, సీసీ రోడ్డు, 7, 16వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులన్ని మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో త్వరితగతిన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్ సైదులు, బోజిరెడ్డి, నాయకులు ఖాదర్, కరీం, జాఫర్, అంజత్, మాధవరెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాస్, ఆసీఫ్, ఆనంద్‌గౌడ్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

## నిర్లక్ష్యం వీడి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 28 ప్రభాతవార్త :** జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూర్, అమరచింత, మదనాపూర్ మండలాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ బస్తీదవఖానా ను, మదనాపూర్ ఊకచెట్టు తాండా వాగును ఆమె పరిశీలించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించేలా బస్తీ దవఖానా లు తోడ్పడతాయని ఆమె అన్నారు. బస్తీదవఖానా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆమె ఆదేశించారు. మదనాపూర్ మండలంలోని ఊకచెట్టు తాండా వాగు ద్వారా రహదారులు, రోడ్లు, రాకపోకలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా వాగు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆమె సూచించారు. అనంతరం అమరించ మున్సిపాలిటీ పరిధిలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్, అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం, ప్లాంటేషన్, పారిశుద్ధ్యం, మిషన్‌భగీరథ, పట్టణ ప్రకృతి వనాలు, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వైకుంఠదామాలు తదితర కార్యక్రమాల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అమరచింత మున్సిపల్ కార్పోరేషన్ లో అన్ని వసతులు కల్పిస్తామని, మున్సిపాలిటీని ఆదర్శంగా తయారు చేసేందుకు కౌన్సిలర్లు, సిబ్బంది, ప్రజలు సహకరించాలని ఆమె సూచించారు. ఏవైన సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాలిటీలలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ నిషేదం ఉన్నందున ఎక్కడ ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని, పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన సూచించారు. అమరచింత మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణలక్ష్మీ చెక్కులను కలెక్టర్, మక్తల్ ఎమ్మెల్యే ల చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీడీ ఇ.దానయ్య, ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి, పంచాయితీ రాజ్ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, రవి కుమార్ యాదవ్, మున్సిపల్ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీఓలు, అమరచింత మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రితో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్న వనపర్తి టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

## ఎన్నికల ప్రచారంలో వనపర్తి టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

**వనపర్తి టౌన్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ గులాం ఖాదర్ ఖాన్, ఆరిఫ్ పాష, ఇన్వెర్టర్ పాష, మర్రిగూడ మండలం దామెర భీమన్నపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ముఖ్యంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం జరుగుతుందని ముఖ్యంగా ముస్లిం మైనార్టీలకు షాదీ ముబారక్, సబ్సిడీ రుణాలు, గురుకులాలో మెరుగైన విద్య, విదేశీ విద్యకు స్కాలర్ షిప్, అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపకు చేరుతున్నాయని అన్నారు. తమ అమూల్యమైన ఓటు మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ప్రచారంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మునుగోడులో గెలిచేది బీజేపీ ఎమ్మెల్యే నే..

### రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి సుధారెడ్డి.



మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం చేస్తున్న బీజేపీ మహిళా నాయకురాలు

**వనపర్తి టౌన్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేది బీజేపీ బలపరిచిన అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపు ను ఎవరూ ఆపలేరని నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన టీఆర్ ఎస్ ప్రభుత్వానికి మునుగోడు ఉప ఎన్నికలు పెద్ద గుణపాఠం కానున్నాయని ఆ పార్టీని ఓడించేందుకు నియోజకవర్గ ప్రజలు కంకణబద్దులై ఉన్నారని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి సుధా రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సుంకిశాల గ్రామంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి సుధారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి బీజేపీ ప్రచారంలో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తు ఓటు వేసి గెలిపించాలని చేతిలో కమలం పువ్వు గుర్తు గోరింటాకుతో వేసి మహిళలకు బొట్టుపెట్టి ఓటు వేయాలని కోరారు. మహిళల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని బీజేపీ మహిళా నాయకులు తెలిపారు. గ్రామంలోని బీజేపీ కార్యకర్తలు నాయకులు ఈ వారం రోజులు కష్టపడి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాలు నవ్య రెడ్డి చైతన్య సుంకిశాల ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, వనపర్తి పట్టణ బీజేపీ ప్రదాన కార్యదర్శి రాయన్న సాగర్, గ్రామ సర్పంచ్ దుర్గా, ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వార్డు మెంబర్లు సత్యం, హరీష్ యాదవ్, మాధవి వెంకటేష్, సత్యనారాయణ, యాదవ్ సంగం అధ్యక్షుడు సత్యం ముదిరాజ్ ,సంఘం అధ్యక్షుడు చంద్రం , గౌడ సంఘం కార్యదర్శి నరసింహులు గౌడ్, దళిత సంఘం నాయకులు సోషల్ మీడియా బీజేపీ ఇన్చార్జ్ వంశీ, బీజేవైఎం నాయకులు ఇంద్రసేన గిరి మాధవాచారి, ఎరుకలి రవి, ఎరుకలి శ్రీను, ఎరుకల శేఖర్, వెంకటయ్య గౌడ్, ఊరటి శ్రీను, కలకొండ హరికృష్ణ, కలకొండ గిరి ముంత రాజు, చంద్రు, శేఖర్, గ్రామ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవండి

## 207 యూనిట్ల రక్తం సేకరణ

## జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి క్రైమ్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్‌హాల లో ఏర్పాటు చేసిన మెగారక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్ కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతి ఒక్కరు పోలీసు అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. అమరుల త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. పేదప్రజలు, బాదితులకు సత్వర న్యాయం అందించడం, ధర్మం పక్షాన నిలిచి మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. థలసేమియా, క్యాన్సర్, హిమోఫీలియా, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఇతరత్రా జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తదానం అవసరం ఉంటుందని రక్తదానం చేసినటువంటి వారి ప్రాణాలను కాపాడడం ద్వారా మనకు కూడా మంచి చేకూరుతుందని అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానం పై అపోహలు వద్దని ఎస్పీ అన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ప్రతి 5నెలలు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా శరీరం మరింత ఉత్సాహంగా మారుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీసు అధికారులు, వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై యుగంధర్ రెడ్డి, మదనాపూర్ ఎస్సై మంజునాథ్ రెడ్డి, పెబ్బేరు ఎస్సై రామస్వామి, పోలీసు అధికారులు సిబ్బంది, యువకులు, మహిళలు, పత్రిక మీడియా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 207 మంది రక్తదానం చేశారు. 5వ సారి రక్తదానం చేసిన వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, 9వ సారి రక్తదానం చేసిన వనపర్తి పట్టణ ఎస్సై యుగంధర్ రెడ్డి, 17వ సారి రక్తదానం చేసిన మదనాపూర్ ఎస్సై మంజునాథ్ రెడ్డి, 81వ సారి రక్తదానం చేసిన పోచ రవీందర్ రక్తదానం చేశారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంసాపత్రం, గ్రుడ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా 207 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగోడులో బీజేపీ యువమోర్చ నాయకుల ఇంటింటి ప్రచారం



మునుగోడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వనపర్తి బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మునుగోడు మండలం సింగారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలోని రైతులకు రుణ మాఫీ, సబ్సిడీ రాయితీల ఊసే లేదని, ఉచిత ఎరువులు మాటలకే పరిమితమయ్యాయి సాగునీటి ప్రాజెక్టు పై నిర్లక్ష్యం చేస్తూ శివన్న గూడెం, బ్రాహ్మణ వెల్లంల, లక్ష్మీపురం ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా పేదల భూములు కబ్జా చేసి నష్టపరిహారం చెల్లించలేదు బీజేపీ నాయకులు అన్నారు. చేనేత కార్మికులకు నేత బంధువు, దళితులకు దళిత బంధు, గిరిజన బంధు ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని గ్రామస్తులకు వివ రించారు. ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి రూ.3016 హామీలను తుంగలో తొక్కాడు గొల్ల కురుమల గొర్ల పంపిణీ స్కీం పేరుతో లబ్దిదారులకు ఖాతాలో అకౌంట్ ని ఫ్రీజ్ చేయడం కేసీఆర్ ఈ అవినీతి పాలనకు స్వస్తి పలికి, నీతివంతమైన భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల కోసం సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేస్తూ రాజగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలందరికి మద్దతు తెలిపారు. ఈ ప్రచారంలో సింగారం గ్రామ ఇన్చార్జ్ అనుజ్ఞా రెడ్డి, భూత్ అధ్యక్షుడు రమేష్, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, యువమోర్చ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగానే విద్యాబోధన నిర్వహించాలి : కలెక్టర్



ఫౌండేషన్ సభ్యులతో శిక్షణ తరగతుల అంశాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని అక్షరవనాన్ని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. జిల్లాలోని కేజీబీవీలు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులకు అక్షరవనంలో వందేమాతరం ఫౌండేషన్ వారు రూపొందించిన కరికులాన్ని అమలు పరుస్తూ విద్యా ప్రమాణాలను పెంపొందించేస్తూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా విద్యాబోధన నిర్వహించే శిక్షణ కార్యక్రమాలపై అక్షరవనం సభ్యులతో కలెక్టర్ చర్చించారు. ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించే అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థులు శాస్త్రీయ పద్ధతులు, సామర్థ్యాలతో నాణ్యమైన విద్యను అందించి ప్రతి విద్యార్థికి చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం నైపుణ్యాలపై శిక్షణ అవసరమని కలెక్టర్ సూచించారు. అక్షరవనంలో సులభతర పద్ధతిలో నేర్పించే గణిత కరికలాన్ని కలెక్టర్ పరిశీలించారు. శిక్షణకు అవసరమైన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని గావించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీపతిరెడ్డి, మాధవరెడ్డి, సెక్టోరల్ అధికారి సతీష్‌కుమార్, ట్రైనర్స్ దీపిక, వైశాలి, శివాణి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### ఉత్తమ గ్రామ పంచాయితీల వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయాలి : అదనపు జేసీ

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** జిల్లాలోని గ్రామ పంచాయితీల్లో కొనసాగుతున్న అభివృద్ధి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జాతీయ ఉత్తమ గ్రామపంచాయితీ లుగా ఎంపిక చేసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆశీశ్ సంగ్వాన్ కోరారు. శుక్రవారం జిల్లా ఐడీఓసీ సమావేశ హాల్ లో జాతీయ ఉత్తమ గ్రామపంచాయితీల ఎంపిక పై అధికారులకు ఆయన సూచనలు చేశారు. గ్రామ పంచాయితీల్లో తాగు నీరు, ఆరోగ్యం, మహిళా సాధికారత తదితర అంశాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఓ వెంకట్ రెడ్డి, డీపీఓ సురేష్, డీఆర్‌డీఓ నరసింహులు, ఏపీడీ కృష్ణయ్య ఉన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు నోటీసులు

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి ఖాదీ గ్రామోద్యోగ సంఘం స్థలం సర్వే నెం.56/2లో అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు ప్రాంతీయ అధికారి తరుపున సంఘం సభ్యులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా నెలకొల్పిన దుకాణాలను ఈ రోజు నుంచి 10 రోజుల్లో తొలగించాలని, గతంలో కూడా నోటీసులు జారీ చేశామని, పలు మార్లు సూచించిన షాపులను ఖాళీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇట్టి నోటీసులు చివరి నోటీసులుగా భావించి గడువు లోపు తప్పని సరిగా ఇట్టి స్థలాల్లో ఏర్పాటు చేసిన షాపులను తొలగించకపోతే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు.




నోటీసులు అందిస్తున్న గ్రామోద్యోగ సంఘం సభ్యులు

## దేశ సమైక్యత కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర

### జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కొనసాగుతుంది. శుక్రవారం మండల కేంద్రం నుండి భారత్ జోడో యాత్ర కార్యక్రమంలో పాల్గొనడానికి భారీగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ లో రాజకీయాలన్ని అమ్మకం కొనుగోలు చుట్టే తిరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ కి ప్రజలు నీరాజనం పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల ఎల్లస్వామి, మండల అధ్యక్షుడు రాములు యాదవ్, నాయకులు మద్దిలేటి, గంగాధర్, పురుషోత్తం, రాములు, రాధాకృష్ణ, రవి, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు బయలుదేరిన పెద్దగూడెం కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి రూరల్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రలో భాగంగా వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామం నుంచి దేవరకద్ర వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామ ఎంపీటీసీ కురుమూర్తి, మాజీ సర్పంచ్ కొండన్న, మాజీ ఉపసర్పంచ్ విష్ణు, మాజీ ఉపసర్పంచ్ ఇసాక్, గోకం వెంకటయ్య, ఎల్లయ్య, రాజేష్ గౌడ్, రాజవర్ధన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.



నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

**టేక్మాల్ అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నూతన కమిటీని గ్రామ సమీక్ష సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పు శంకరప్ప, ఉపాధ్యక్షులుగా బాలయ్య, ప్రధానకార్యదర్శిగా అందోల్‌విఠల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, ప్రధాన కార్యదర్శి ధనుంజయ, ఎన్ఎస్‌యు అధ్యక్షులుగా శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వినయ్, ఈ కార్యక్రమంలో ఎంపిపి మాజీ వైస్ ప్రెసిండెట్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, గ్రామ నాయకులు బీరప్ప, సంగమేశ్వర్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంతో ఆదాయ, వ్యయాలు అంచనా వేయొచ్చు



చిన్నశంకరంపేటలో ధాన్యాన్ని తూకం వేస్తున్న జిల్లా ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు తదితరులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ధాన్యం గింజల తూకం వేయడం ద్వారా రైతు ఆదాయ, వ్యయాలను అంచాన వేయవచ్చని జిల్లా ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలోని రైతు సత్యనారాయణ రెడ్డి పంట పొలంలో ధాన్యాన్ని తూకం వేయించారు. తూకం వేయడం ద్వారా ఎకరా విస్తీర్ణానికి, రైతుకు అయ్యే ఖర్చును, ఆదాయాన్ని అంచనా వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప గణాంకాల అధికారి వెంకటేశం, సహాయ గణాంక అధికారి సురేష్, మండల సహాయ గణాంక అధికారి క్రిష్ణ, ఆర్ఐ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో కలిసి నడుద్దాం

### టిపిసిసి కమిటీ సభ్యులు మామిళ్ల ఆంజనేయులు

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు రాహుల్ గాంధీతో కలిసి నడుద్దామని టిపిసిసి సభ్యులు మామిళ్ల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు రెండూ దొంగలే దొంగా.. దొంగా అన్నట్లుగా ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలుపై బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల పోటాపోటీ విమర్శలు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికలో ఓటర్లను మభ్యపెట్టడానికేనని చెప్పారు. దేశంలో,రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదకరస్థితిలో ఉందని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి రాష్ట్రాలను కైవసం చేసుకోవడం బీజేపీ నైజం అయితే, ఓటర్లను అధికారంతో, ధన ప్రవాహంతో మద్యం ఏరులై ప్రవహింపజేసి గెలుచుకోవడం బీఆర్ఎస్ నైజం అని అన్నారు. ప్రజాస్వామ్య నైతిక విలువలను నాశనం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడానికే కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో పేరుతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు.

## చౌటుప్పల్‌లో కార్మిక నాయకుడి ఇంటింటి ప్రచారం



ఇంటింట ప్రచారం చేస్తున్న కార్మిక నాయకులు వరప్రసాద్‌రెడ్డి తదితరులు

**పాపన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలను పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో టిఆర్ఎస్‌కెవి జిల్లా నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు పలికి శాసనసభ తలుపులు తట్టేలా ఓట్లతో సహకరించాలని వరప్రసాద్‌రెడ్డి ప్రజలతో వినతి చేశారు.కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాందురంగారెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు, నాయకులు నరేందర్, మహేందర్, చినాన, దిగంబర్‌రావు ఉన్నారు.

## కిష్టాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సర్పంచి గోదావరి వెంకటరాములు, పీఏసీఎస్ చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు నారాయణ, శ్రీరాములు, డాకాగౌడ్, ముత్తయ్య, పోచయ్య, ఎంఎన్ కెనాల్ మాజీ చైర్మన్ నారాయణ, సీఈవో నవీన్ కుమార్, రైతులు ఎందరి శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, గౌకాలని పోచయ్య, అటెండర్ యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఐఎంఎల్ డిపో డిఎం

**కొల్చారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఐఎంఎల్ డిపో డీఎం ఏకపక్షంగా వ్యవహరిస్తూ నిరుద్యోగుల పొట్ట కొడుతున్నారని ఐఎంఎల్ డిపో ఉద్యమ జేఏసీ నేతలు సోమ నర్సింలు, మంద నర్సింలులు అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో ముందు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 13వ రోజుకు చేరుకుంది. డిపో ముందు వందలాది మంది నిరుద్యో యువత తరలి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు సోమ నర్సింలు, మంద నర్సింలులు మాట్లాడుతూ డిపో డీఎం నాగేశ్వరరావు వైఖరి వల్లే నిరుద్యోగ యువతకు ఉపాధి దొరకడం లేదని అన్నారు. డీఎం తన పలుకుబడిని ఉపయోగించి డిపోలో కొత్తవారికి హమాలీ పనిచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా ఉద్యమం ఆగదని, నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు పల్లబోయిన మల్లేష్, ఉప సర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, కమ్మరి మల్లేశం, తాటి నర్సింలు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు వందలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా పకడ్బంధీగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో యాసంగి ధాన్యం రైస్ మిల్లుల్లో 50 లక్షల మెట్రిక్ టన్నుల వరకు నిలువ ఉన్నాకాని, ఖరిఫ్‌పంటను కొనడానికి రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. కోటిన్నటర గన్నీ బ్యాగులకు ముందుగానే ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రాల వద్ద రైతులను నిర్వాహకులు ఇబ్బంది పెట్టకూడదని, ధాన్యాన్ని 41 కేజీలకే తూకం వేయాలని సూచించారు. అలాగే రైతులు తూర్పారా పెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి సహకరించాలని కోరారు. లారీల కొరత ఏర్పడితే ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు,ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, పట్టణ సర్పంచి రాజి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**మెదక్, అక్టోబర్28 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట వేశారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హవేళిఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు,బీమా, 24 గంటల ఉచిత కరెంట్, ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందిస్తున్నారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నామని, ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచుకుంటున్నామని, కాళేశ్వరం నీళ్లతో చెరువులు నింపుకుంటున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపాల్, ఎంపీపీ నారాయణరెడ్డి, తహశీల్దార్ నవీన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి శ్రీరామ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచి రాజేందర్‌రెడ్డి, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సిద్దిరెడ్డి, దుర్గారావు, రామచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ, తదితరులులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న విద్యార్థిని రేవతి

సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన కథల పోటీలలో....

## రాయిలాపూర్ విద్యార్థినికి బహుమతి

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా పెందోట బాల సాహిత్యపీఠం నిర్వహించిన కథల పోటీలలో రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని కె. రేవతి బహుమతి సాధించింది. రాయిలాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రేవతి కథల పోటీలలో గెలుపొంది, సిద్దిపేట జిల్లా డిఈఓ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులలతో పాటు పలువురు అభినందించారు.

## ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడితే కఠిన చర్యలు : ఎస్ఐ

**నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గంగరాజు హెచ్చరించారు. శుక్రవారం నారాయణపూర్ గ్రామం వద్ద ప్రధాన రోడ్డుపై రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడంతో ఆయన పలు సూచనలు ఇచ్చి వారికి అవగాహన కల్పించారు. ధాన్యం రోడ్లపై ఆరబెడితే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు. ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టవద్దని పంటపొలాల్లో కల్లాలను ఏర్పాటు చేసుకొని ఆరబెట్టుకోవాలని ఎస్ఐ గంగరాజు రైతులకు సూచించారు.

## స్వయం సహాయక సంఘాల పనితీరును పరిశీలించిన ఐసిఐసిఐ అధికారులు

**నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మండల పరిదిలోని చిన్నచింతకుంట గ్రామంలోని స్వయం సహాయక సంఘాల పనితీరును శుక్రవారం ఐసిఐసిఐ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ముంబై అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను కలిసి వారు బ్యాంక్‌లోరుణాలు తీసుకోవడం, కుటంబ జీవనోపాధి ఏవిదంగా ఉందని సూక్ష్మరుణ ప్రణాళికల ద్వార బ్యాంక్, గ్రామసంఘం, స్త్రీనిధి రుణాలు ఏవిదంగా సద్వినియోగం చేసుకుంటున్నారో తదితర విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు.అంతేగాక ట్యాబ్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పూర్తి వివరాలు సంఘ మహిళలచే తెలుసుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఐసిఐసిఐ బ్యాంక్ అధికారులు స్వయం సహాయక సంఘం సభ్యులను అబినందించారు. అంతేగాక నర్సాపూర్ ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ సత్యనారాయణను ఐసిఐసిఐ బ్యాంక్ అధికారుల కలిసి బ్యాంక్ రుణాల మంజూరు. రికవరి వంటి వాటిపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలోఐసిఐసిఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ అవిజిత్ సహ, అదనపు జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి బీమయ్య,ప్రొడక్ట్ హెడ్ ఎస్‌హెచ్‌జి సుచిత్ పతక్ ప్రొడక్ట్ మేనేజర్ ఎస్‌హెచ్‌జి రఘుపాపాని,ప్రొడక్ట్ మేనేజర్ కృతిప్రియ, ఎస్‌బిఐఎడిబి సత్యనారాయణ, డిపిఎం జాన్ కెనడీ, వెంకటేశ్వర్లు, ఏపిఎం గౌరిశంకర్,. డిఎంజి దత్తాత్రి, సిసి లు ప్రవీణ, రవిందర్, ఆంజనేయులు, దేవిసింగ్,అకౌంటెంట్ మల్లేషం,ఆపరేటర్ సురేశ్, సిఏలు నాగరత్న, లక్ష్మి, సంఘాల లీడర్లు బుర్ర సుజాత, అమృత, దుర్గ, పద్మ, గ్రామ సంఘాల ఒబి లు వీణ, శివలక్ష్మి, శైలజ, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



చిన్నచింతకుంటలో స్వయం సహాయక సంఘాల పనితీరును సభ్యులను అడిగి తెలుసుకుంటున్న ఐసిఐసిఐ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ముంబై అధికారులు

భవన నిర్మాణ కార్మికులకు...

## సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి....

### సంఘం జిల్లా అధ్యక్షుడు నింగోల్ల సత్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులకోసం స్వంత భవనం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని మెదక్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నింగోల్ల సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో సుమారు వెయ్యిమంది భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ పనులపై ఆధరపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రతినెల అమావాస్య రోజు కార్మికులందరూ మీటింగ్ చేసుకుంటారని అన్నారు. కానీ వారికి సంఘ భవనం లేకపోవడంతో చెట్లకింద కూర్చుని మీటింగ్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సొంత భవనం కోసం స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలోని హమాలీ, మచ్చ కార్మిక సంఘాలకు స్థలం కేటాయించి భవనం మంజూరు చేసినట్లుగానే భవననిర్మాణ కార్మికులకు కూడా స్థలం కేటాయించి, భవనం మంజూరు చేయాలని సత్యం అన్నారు. లేని యెడల రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని వెయ్యి మంది భవన నిర్మాణ కార్మికులతో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్, సొసైటీ చైర్మెన్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిదులు కార్మికులకు స్థలం కేటాయించేందుకు సహకరించాలన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఆగష్టు 28 ప్రభాతవార్త:** బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఉదార స్వభావమిది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నసీరోద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదారుస్తూ మీ వెంట నేనున్నానంటూ ధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచి బాలమణి నరేందర్, ఉప సర్పంచి భిక్షపతిరావు, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, పట్నం శ్రీను, సలీం తదితరులు ఉన్నారు.

## రాహుల్‌గాంధీని కలిసిన ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్



రాహుల్‌గాంధీని కలిసిన నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్

**నర్సాపూర్, అక్టోబర్ 28,ప్రభాతవార్త:** ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ కలిశారు. శుక్రవారం బారత్ జోడో యాత్రలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవకంద్ర నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బారత్ జోడో యాత్రలో రాహుల్ గాందీని ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ కలిసి గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడుభూముల విషయమై రాహుల్ గాందీకి వివరించారు. తుల్జారాంపేట, దర్మాతండాలో గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూముల విషయంలో గిరిజనులపై కేసులు పెట్టారన్న తదితర విషయాలను ఆయనకు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు తండాల గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**జహీరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలోని చిగార్‌పల్లి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎస్ఐ కాశీనాథ్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నుంచి నెల రోజులపాటు నిత్యం ఓ రకమైన కార్యాక్రమాలు నిర్వహిస్తు వస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పోలీసులు నిర్వహించే విధులు, ఉపయోగించే ఆయుదాలు, పోలీసు ఠాణాలోని రికార్డులపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులకు చాక్లెట్‌లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొల్చారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** శుక్రవారం కొల్చారం మండలంలో మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రిరెడ్డి, కొల్చారం ఎంపీపీ అధ్యక్షురాలు మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ తదితర నేతల సుడిగాలి పర్యటన చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొంగోడ్, జలాల్‌పూర్, కొల్చారం, వరిగుంతం, చిన్నఘనపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ధాన్యాన్ని తూకం వేశారు. అనంతరం చిన్నఘనపూర్ సొసైటీలో చైర్మన్ నాగయ్య, వైస్ చైర్మన్ రాజాగౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన మద్దతు ధర బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, కొల్చారం సర్పంచి ఉమ రాజాగౌడ్, కొంగోడ్ సర్పంచి ముంజుల సత్యనారాయణగౌడ్, సొసైటీల చైర్మన్‌లు కృపాకర్‌రెడ్డి, మనోహర్, చిన్నరపు ప్రభాకర్, మంద నాగయ్య, ఏడుపాయల డైరెక్టర్ బాగారెడ్డి, టీఆర్ఎస్ సీనియరన నేత నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పిల్లెల రాజాగౌడ్, సొసైటీల సీఈవోలు సాయిరెడ్డి, పార్థిగారి కృష్ణ, రాములు, కృష్ణ, డైరెక్టర్లు పుల్లబోయిన మల్లేష్, సోమ నర్సింలు, మధుసూదన్‌రెడ్డి, చింతల యాదగిరి, నాయకులు విఠల్‌గౌడ్, సర్పంచుల శ్రీనివాస్ నాయక్, ఇందిరా ప్రియదర్శిని సందీప్, కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, ఉమారాణి శ్రీకాంత్, బొజ్జ వీరేశం, జూలకంటి సంగమేశ్వర్, చిన్న రాములు, రాజాగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మహిళా సంఘాలు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను, సకాలంలో చెల్లించి, సంఘం అభివృద్ధికి పాటుపడాలని శ్రీనిధి రీజినల్ బ్యాంకు మెనేజర్ గంగారాం సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణాలు పొం దిన సంఘం సభ్యులు నూతన వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం యశోద, సీసీలు పాల్గొన్నారు.

మునుగోడులో ఓటమి భయంతోనే...

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా...



సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేస్తున్న బిజెపి నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామా అని బిజెపి రామాయంపేట పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్‌గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం బస్టాండ్ ఎదుట సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో ఓటమిని గ్రహించిన టీఆర్ఎస్ పార్టీ నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని తీసుకొచ్చిందన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసమే బిజెపిపై దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. వినాశకాలే విపరీతబుద్ది అనే చందంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ ఫెక్సీలను దహనం చేయడం సిగ్గుచేటన్నారు. రానున్న రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం గల్లంతు కావడం ఖాయమన్నారు. అది మునుగోడు నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, నరేందర్, కిసాన్ మోర్చా సిద్దరాములు, మహిళామోర్చా లావణ్య, కార్తిక్, ఉపాధ్యక్షుడు శ్యామ్, గీతా సెల్ ఎల్లంగౌడ్, అవినాష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకోవాలని

**కొల్చారం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** 2010 నుండి 2016 సంవత్సరాల మధ్యలో ఆధార్‌కార్డు పొందిన లబ్ధిదారులు ఖచ్చితంగా అప్‌డేట్ చేసుకోవాలని మీసేవా నిర్వాహకులు అల్లీ రాజు తెలిపారు.ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు అవుతారని తెలిపారు. కొల్చారంలోని మీసేవా కేంద్రంలో శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలిపారు. ఆధార్‌కార్డులో పేరు, చిరునామా, వేలిముద్రలకు సంబంధిత ఆధారాలను జతపరిచి సవరణలు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సందీప్ ఉన్నారు.

## అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత

**శివ్వంపేట, ఆగస్టు28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల బేతని అనాథాశ్రమానికి మాధవరెడ్డి, వెంకటేష్, శంకర్, రవీందర్‌రెడ్డి, నాగేష్, సుదర్శన్ తదితరులు రూ. 20 వేల విలువగల నిత్యావసర సరుకులను అందజేశారు. వారితోపాటు హెచ్‌బీఎల్ కంపెనీ యాజమాన్యం సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా బేతని సంరక్షణ అనాథాశ్రమం నిర్వాహకులు ఫాదర్ వర్గీస్ జోసఫ్ మాట్లాడుతూ చిన్నారులను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం సిబ్బంది విన్సెంట్ తదితరులు ఉన్నారు.

## 29, 31వ తేదీలలో గురుకుల మహిళా కళాశాలలో ప్రవేశాలు

**కొల్చారం, అక్టోబర్28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన సీట్లకు గాను తక్షణ ప్రవేశాలు కళాశాల నందు ఈ నెల 29, 31వ తేదీలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ-1, ఎంఎస్‌సీఎస్‌లో ఎస్సీ-5, బీసీ-1, బీజెడ్‌సీలో ఎస్సీ-3, ఎంజెడ్‌సీలో బీసీ-1, బీఏలో ఎస్సీ-8 సీట్లు ఉన్నట్లు ఆమె తెలిపారు.

## మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** అక్రమంగా రాత్రిపూట మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్‌చేసినట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన రైతుల అసైన్డ్ భూముల నుండి నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అర్ధరాత్రి మట్టిని తరలిస్తున్నాడు. ఈ విషయంపై గురువారం రైతులు తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మట్టిని తవ్విన పొలాలను పరిశీలించి రెండు ట్రాక్టర్లు, ఒక జెసిబిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మూడురోజుల క్రితం అదృశ్యమై...శవమై తేలిన యువకుడు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మూడు రోజుల క్రితం కనిపించకుండా అదృశ్యమైన పట్టణానికి చెందిన ఓ యువకుడు శుక్రవారం బావిలో శవమైతేలిన సంఘటన రామాయంపేటలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజేష్ కథనం ప్రకారం... పట్టణానికి చెందిన రావిచెట్టి ప్రశాంత్ (20) ఈనెల 25వ తారీఖున కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా శుక్రవారం నాడు పట్టణంలోని వెంకటేశ్వర వైన్స్ వెనుక గల బావిలో చనిపోయి శవమై తేలినట్లు స్థానికులు గుర్తించగా సంఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి, మృతుడి సోదరుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా 25వ తారీఖునాడే ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకే రాహుల్ గాంధీ పాదయాత్ర

### టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సురేష్ షెట్కార్

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** దేశ సమగ్రతను కాపాడేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ప్రారంభించారని టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మతం పేరుతో బీజేపీ విద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశ సమగ్రతను దెబ్బతీసేలా బీజేపీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశ సమగ్రతను కాపడేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అని తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలకనున్నట్లు ఆయన తెలిపారు. పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని సురేష్‌షెట్కార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, కాంగ్రెస్ నాయకులు సాగర్ షెట్కార్, తాహెర్, బాలకిషన్, రాయిని మధుసూదన్, జనార్ధన్, గంగారెడ్డి, మహిపాల్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

## విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి

**-జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి**

**హుస్నాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను అధ్యాపకులు వెలికి తీయాలని జిల్లా విద్యాశాఖాధికారి యెల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కేడం శ్రీవల్లి, బండారి పూనమ్‌లు ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి బాలకథా సంకలనంలో ప్రతిభ కనపరచగా వారిని శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా లక్ష్మీదేవిపల్లి ఉన్నత పాఠశాలలో పెందోట బాలసాహిత్య పీఠం ఆధ్వర్యంలో బాలమందారాలు పుస్తకావిష్కరణ నిర్వహించగా ఈ కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయులు గోస్కోలు రమేష్‌ను డిఈవో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల అభినందించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్, సువర్ణలీల, రాణి, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణ, రాజేందర్, సుభాష్, వీరారెడ్డి, రమేష్, శ్రీనివాసు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే బిజెపిపై దుష్ప్రచారం

**-బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్**



కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

**అక్కన్నపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపిపై దుష్ప్రచారం చేస్తున్నారని బిజెవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ అన్నారు. శుక్రవారం రోజున అక్కన్నపేట మండల కేంద్రంలోనిఅంబేద్కర్ చౌరస్తాలో బిజెపి, బిజెవైఎం నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లు కనిపిస్తుందని విమర్శించారు. టిఆర్ఎస్ నాటకాలపై త్వరలోనే సుప్రీంకోర్టు సివిల్ జడ్జితో న్యాయపోరాటం చేస్తామని బండి సంజయ్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిమోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్, నాయకులు దాసరి కృష్ణ, చెరుకు సంపత్, బానోతు అనిల్‌నాయక్, యాదగిరి, మహేదర్, విజయ్ గణేష్, సుమన్, రాజు, ప్రకాష్, సంజీవరెడ్డి, అంజి పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్‌కు మంచి స్పందన



మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపి తదితరులు

**తొగుట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ ఎస్‌కు అన్ని వర్గాల ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుందని మండల కో-అప్షన్ సభ్యులు ఎం.డి. కలిముద్దీన్ అన్నారు. మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో మెదక్ ఎంపి, టిఆర్ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంద న్నారు. సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను పేదల కోసం అమలు చేస్తున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు. మునుగోడులో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పార్టీ శ్రేణులు పాల్గొంటున్నారని తెలిపారు.

## ఆకాశ దీపాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు

**చేర్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎంతో విశిష్టతను సంతరించుకుని భక్తుల కొంగుబంగారమై కాకతీయుల కాలం నుండి నిత్య అఖండ దీపంతో నిత్య పూజాదికాలతో అలరారుతున్న అతి పురాతన దేవాలయం చేర్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయం అని, ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని చేర్యాల మున్సిపాలిటి చైర్మన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్‌రెడ్డి అన్నారు. దేవాలయంలో ఆకాశ దీపాన్ని ఆవిష్కరించి కార్తీక మాస నెల రోజుల పూజలని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం కార్తీక పురాణ పఠనం కార్తీక మాస వైశిష్ట్యం భజన కీర్తనలు రాజు స్వామి ద్వారా భక్తుల వికాస తరంగని సభ్యుల భాగస్వామ్యంతో నిత్యం ఉంటాయని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, శేశాచార్యులు, రాజుస్వామి, భక్తులు సరోజని హరిన, పద్మ, అనురాధ, లక్ష్మి, ఊలవ్వా, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : ఎంపిపి

**కోహెడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు రూ.7,47,000 సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు కార్పొరేట్ అసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవడానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పార్టీలకు అతీతంగా ప్రతి పేదోడికి సిఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కర్ర శ్రీహరి, సురేష్, తడకల రాజిరెడ్డి, ఎం.డి.రహీం, శ్రీకాంత్, శంకర్, సుభాష్‌గౌడ్, శంకర్, కనకయ్య, రాంరెడ్డి, సుమన్, తిరుపతి, రవీందర్, సుమన్, చంద్రయ్య, కనకయ్య, కుమారస్వామి, తిరుపతిరెడ్డి, నర్సయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపడుతున్న సదర్ సంబరాలు

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**వర్గల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** సంస్కృతి, సాంప్రదాయాలకు యాదవ సదర్ సంబరాలు అద్దంపడుతున్నాయని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండల కేంద్రంలో జెడ్‌పిటిసి బాలుయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దీపావళి పండుగ తర్వాత నిర్వహించే ఈ సంబరంలో దున్నపోతులు, ఆవులు, మేకలు, గొర్రెలను చక్కగా అలంకరించి పూజలు చేయడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా దున్నపోతులతో యువత కుస్తీ పడుతుండడం కనిపిస్తుందని, జంట నగరాలకే పరిమితమైన ఈ సంబరాలు ప్రతి ఏటా గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నట్లు చెప్పారు. యాదవులు, గొల్ల కురుమలు తమ జీవనాధారమైన గొర్రెలు, మేకలు, దున్నపోతులను వేడుకలు జరిగే ప్రాంతాలకు తరలించి చిన్నపెద్ద తారతమ్యం లేకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి సంతోషాల మధ్య పాల్గొంటారని అన్నారు. సదర్ అంటే ప్రధానమైనదని అర్థం కాగా యాదవ కులస్తులు ప్రత్యేకమైన పండుగగా భావిస్తూ ప్రతి ఏటా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

### ఖాతాదారులు పిఎం జీవన్ జ్యోతి, బీమా యోజన పథకాలు
### సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్

**కొమురవెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** బ్యాంకుల్లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, బీమా యోజన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్ అన్నారు. మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ అధ్వర్యంలో శుక్రవారం అర్థిక, అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల పేరు చెప్పి ఫోన్‌లో మీ వివరాలు అడిగితే చెపొద్దన్నారు. విద్యాలక్ష్మీ పోర్టల్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివే విద్యార్థులకు విద్యా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముద్ర రుణాలు, స్టాండ్ అఫ్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వ్యాపారం చేసుకొని ఎదగడానికి పది లక్షల నుంచి కోటీ వరకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు సేవింగ్స్, బ్యాంకు గోల్డ్ లోన్, డిపాజిట్లు తదితర అంశాలపై వివరించారు. చేర్యాల యూనియన్ బ్యాంకు మేనేజర్ సురేష్ మాట్లాడుతూ బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో వడ్డీ చెల్లిస్తే సిబిల్ స్కోర్ పెరిగి భవిష్యత్‌లో ఎక్కువ రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ శేగూరి దయాకర్, చేర్యాల అర్థిక అక్షరాస్యత కేంద్రం కో-అర్డినేటర్ చైతన్య, ఫీల్డ్ ఇన్వెస్ట్ గేటర్ పోతుగంటి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎన్ఆర్ ఆస్పత్రి సౌజన్యంతో హెల్త్ క్యాంప్

**సదాశివపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎంఎన్ఆర్ ఆస్పత్రి సౌజన్యంతో కంబాలపల్లి గ్రామంలో శుక్రవారం హెల్త్‌క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీహరి, ఉప సర్పంచ్ సుభాష్, సెక్రెటరి బస్వరాజ్, వార్డు సభ్యులు షఫి, అశోక్, కృష్ణ, సుశీల, లక్ష్మి, విజయలక్ష్మి, రిజ్వానాలు ప్రారంభించారు. క్యాంప్‌లో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితి ఉన్న వారిని ఆస్పత్రికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఇందులో యంఎన్ఆర్ డాక్టర్ సన, డాక్టర్ అకాష్, డాక్టర్ రమ్య, డాక్టర్ ప్రియాంక, సిబ్బంది రాజుగౌడ్, జయకర్, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్ షోలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గట్టుప్పల్ మండలంలోని వెలుమ కనే్న గ్రామంలో భారతీయ జనతా పార్టీ రోడ్ షో నిర్వహించారు. బిజెపి అభ్యర్థి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఈటల రాజేందర్ నిర్వహించిన రోడ్ షోలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ పాల్గొన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి రాజగోపాల్ రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో కెసిఆర్ కుటుంబానికి కన్ను మిన్ను కనిపించడం లేదని అహంకారంతో విర్రవీగు తున్నారని ఈ ఎన్నికల్లో ఓటు అనే అస్త్రంతో బుద్ది చెప్పాలని పిలుపుని చ్చారు. మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం అవుతుందని దీనితో భయం పట్టుకున్న కెసిఆర్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు డ్రామాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు జిమ్మిక్కులు వేయడం కెసిఆర్‌కు అలవాటేనని ప్రజలు గ్రహించా రని ఈటల రాజేందర్, బుక్క వేణుగోపాల్ అన్నారు. టిఆర్ఎస్ నాయకు లు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన విజ్ఞులైన ఓటర్లు కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరారు.

### వచ్చే నెల 4న కొడంగల్‌లో సదర్ కార్యక్రమం

**కొడంగల్ రూరల్, అక్టోబరు 28 (పభాతవార్త):**

నియోజకవర్గ కేంద్రం కొడంగల్‌లో నవంబర్ 4న సదర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గొల్ల కురుమల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మధుసూదన్‌యాదవ్, సంఘం నాయకులు డాక్టర్ రవీంద్రయాదవ్, విజయ్ కుమార్, రామకృష్ణ, నర్సిములు, నర్సింహ తెలిపారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలోని గొల్ల కురుమలు అధిక సంఖ్యలో తరలివచ్చి సదర్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## మునుగోడు ప్రచారంలో కొడంగల్ నాయకులు

**కొడంగల్, అక్టోబర్ 28ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో కొడంగల్ మండల టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. శుక్రవారం మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నెర్మేట, కొండారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో టీఆర్ ఎస్ అభ్యర్థి కూచుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తనయుడు, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, కొడంగల్, కోస్గీ పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్ గుప్త, భీంరెడ్డి, నారాయణపేట్ జిల్లా గ్రంధాలయ సంస్థ చెర్మెన్ శ్యాసం రామకృష్ణలతో పాటు చిన్న నందిగామ టీఆర్ఎస్ నాయ కులు సాయిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగిందన్నారు.



భారత్ జోడో కరపత్రాలను విడుదలచేస్తున్న సురేష్‌శెట్కార్

## రాహుల్ రాకతో కాంగ్రెస్ నాయకుల్లో జోష్..

**పిసిసి ఉపాధ్యక్షుడు సురేష్‌శెట్కార్**

**సంగారెడ్డి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ రాకతో కాంగ్రెస్ నాయకుల్లో జోష్ పెరిగిందని పీసీసీ ఉపాధ్యక్షులు సురేష్‌శెట్కార్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్‌లో కాంగ్రెస్ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బీద బడుగు వర్గాలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకున్న ఘగత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకరయ్యస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్ శెట్కార్, పోచయ్య, శంకర్‌గౌడ్, బాల్‌కిషన్, సంజీవరెడ్డి, గోపాల్, తాహేర్ అలీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేద్దాం

**కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాస్‌గౌడ్**



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నేల 2న పటాన్‌చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా అమీన్‌పూర్ మండలం, మున్సిపాలిటి నాయకులు, కార్యకర్తలతో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాట శ్రీనివాస్‌గౌడ్ వారి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు, కార్యకర్తలు తప్పని సరిగా పాల్గొనాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రలో పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ మున్నా, నాయకులు దేవదానం, అశోక్, శశిధర్‌రెడ్డి, సుధాకర్, ప్రకాష్, రవీందర్, సత్యనారాయణ, రవిగౌడ్, మహేష్, రమేష్‌యాదవ్, శంకర్, విజయ్, జయశ్రీను, ఎల్లయ్య, భిక్షపతి, మల్లేష్, అప్పారావు, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్, నరేష్, సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**వర్గల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** మద్యానికి బానిసై ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వర్గల్ మండలం శేరిపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ కథనం ప్రకారం.... శేరిపల్లి గ్రామానికి చెందిన గట్ల స్వామి(38) మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలో గురువారం పొలం వద్దకు వెళ్లివస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్వామి భార్య, కుమారుడు పొలం వద్దకు వెళ్ళి స్వామికి ఫోన్ చేయగా పత్తి చేనులో ఫోన్ రింగ్ వినిపించడంతో అక్కడికి వెళ్ళి చూడగా స్వామి అప్పటికే పురుగులమందు తాగి మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్**

**నర్సాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, సభ్యులు సోమన్నగారి లక్ష్మి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణా గార్డెన్‌లో రాహుల్ గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం మతత్వపాలన సాగిస్తు కులాల, మతాల మధ్యన చిచ్చుపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కుటంభ పాలన సాగిస్తు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడని తెలిపారు. రెండు ప్రభుత్వాలకు బుద్ది చెప్పేందుకు రాహుల్‌గాంధీ జోడో యాత్రకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ యాత్ర నవంబర్ 3వ తేదీన సంగారెడ్డి జిల్లాలో ప్రవేశిస్తుందని ఉమ్మడి జిల్లాలో 3, 4,5 తేదీలలో మూడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. కాగా 3 వ తేదీన సంగారెడ్డి పసల్వాది శివ్వంపేట వద్ద కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారుఈ జోడో యాత్రకు



కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెవ్ నేతలు తదితరులు

నర్సాపూర్, హత్నూర, శివ్వంపేట, వెల్దుర్తి మండలాలకు చెందిన నాయకులతో కలిసి రాహుల్ గాంధీ యాత్రకు స్వాగతంపలికి యాత్రలో పాల్గొంటారని తెలిపారు. కాగా 4వ తేదీన విశ్రాంతి తీసుకుంటాడని 5న కొల్చారం, చిలిపిచెడ్ మండలాలకు చెందిన నాయకులతోకలిసి అందోల్ నియోజకవర్గం అన్నాసాగర్ వద్ద బారీ బహిరంగ సభను నిర్వహిస్తారని తెలిపారు. బహిరంగ సభకు 5 వేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ పర్యవేక్షణలో సాగుతుందని చెప్పారు. ఈమేరకు ఈ జోడో యాత్రకు ఉమ్మడి జిల్లా నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు మల్లేషం, శ్రీనివాస్ రావు, కిష్టయ్య, రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, హకీమ్, రియాజ్, మణిదీప్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్మన్

### సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభం

**చేర్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బీడికాలనీలో రూ.18లక్షల వ్యయంతో 600 మీటర్ల సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను చైర్మన్ అంకుగారి స్వరూపరాణి, ఆ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జనగామ నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గార్ల సహకారంతో చేర్యాల మున్సిపాలిటి అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ జుబేదా ఎక్‌బాల్, సందుల సురేష్, పచ్చిమడ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థులు సమ్మేళనానికి
### అడిషనల్ డిసిపి, అదనపు కలెక్టర్ ఆహ్వానం



పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి రావాలని డీసీపీని ఆహ్వానిస్తున్న దృశ్యం

**కోహెడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** 1993-1994 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 30న మండల కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని కోహెడ లయన్స్‌క్లబ్ చైర్మన్ బైరినేని సుకుమార్‌రావు, ముని, గాదాసు రాజేందర్‌లు తెలిపారు. శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి రావాలని జిల్లా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలను సిద్దిపేటలో కలిసి అహ్వానించినట్లు అయన తెలిపారు. నేడు జిల్లా అదనపు అధికారులుగా విధులు నిర్వహిస్తున్న వారిని అదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ద కనబరచాలని ఉద్దేశంతో వారిని అహ్వానించడం జరిగిందన్నారు. అత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు, గురువులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

### శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** నాబార్డ్ సహకారంతో ఐడియల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో చిన్నకోడూరులో నిర్వహించిన మగ్గం వర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పొందిన మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ శశిల్ తిమోతి, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, జిల్లా లీడ్ మేనేజర్ సత్యజిత్తు, యూనియన్ బ్యాంకు, డీసీసీబీ మేనేజర్లు, ఐఆర్డీఎస్ స్వచ్చంద సంస్థ డైరెక్టర్ కె.రాజలింగం, సర్ప్ సీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాస్టర్‌ట్రైనర్ మౌనికమ్మ, డి.మౌనిక, సంస్థ సమన్వయకర్త శివకృష్ణ, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కనుమరుగవుతున్న చారిత్రక కట్టడాలను
### పదిలం చేసుకోవాలి : టార్చ్ సభ్యుడు మహేష్



పురాతన చిత్రాల ఫోటోలను అందిస్తున్న మహేష్

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కనుమరుగవుతున్న చారిత్రక కట్టడాలు..విశేషాలను నేటి యువత, విద్యార్థులు పదిలం చేసుకోవాలని టార్చ్ సభ్యుడు సామాలేటి మహేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణలోని పురాతన అలయాలు, శాసనాలు, కోటలు, వీర గల్లుల ఫోటోలను టార్చ్ కార్యదర్శి అరవింద అర్య సహకారంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులకు మహేష్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రాలకు సంబంధించిన విశేషాలను వివరించారు. కనుమరుగవుతున్న చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, రమణ, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య పదిరకంతో ఎకరాకు 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి

**సదాశివపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఆదిత్య పది రకాలతో పత్తి విత్తనాలు సాగుచేసిన రైతులకు 15గుంటల దిగుబడి వచ్చి ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందేందుకు ఆదిత్య పత్తి విత్తనాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆదిత్య అగ్రిటెక్ ఎండి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సదాశివపేట మండల పరిధిలోని చందాపూర్, నందికందిలోని రైతులు శఫి, బుచ్చయ్యల పత్తి పంట పొలాల్లో ఆదిత్య పత్తి పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ రామాగౌడ్‌తో కలిసి ఆదిత్య కంపెని ఎండి వెంకటేశ్వర్లు రైతులతో మాట్లాడారు. ఆదిత్య కంపెనీ 10 రకం పత్తి విత్తనాలు సంచలనాత్మక మార్పులను తీసుకువచ్చి నవని ఎర్లీ వెరైటి పెద్ద సైజు కాయలు 70నుండి 80శాతం వరకు ఐదు పచ్చులు కలిగి ఉంటాయని ఇది పత్తిలో అతిపెద్ద రకమని చెప్పారు. అత్యధికంగా రైతులకు అధిక దిగుబడి నిచ్చే అదిత్య పత్తి విత్తనాలను సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎం ప్రకాష్‌రెడ్డి, సేల్స్ ఆఫీసర్ రమేష్, రైతులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**కొడంగల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ది పనులను చేపడుతు కొడంగల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామ ని మున్సిపల్ చెర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వెటర్నిరి ఆసుపత్రి సమావేశపు హాల్‌లో మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా చెర్మెన్ మాట్లాడుతు మున్సిపల్ పరిధిలో అత్యవసర పరిస్థితుల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా గుండ్లకుంట, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో పలు ప్రాంతాల్లో మొరం పనులు చేపట్టాలని తెలిపారు. అలాగే గుండ్లకుంటలో అసంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్డు రూ.5లక్షల వ్యయానికి సంభందించి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. మున్సిపల్ సిబ్బంది వేతనాలు ఇతరాత్ర అవసరాలను సమకూర్చాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అత్యవసర పనులు చేపట్టేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు.



కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

## బిజెపి ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**జోగిపేట, అక్టోబర్28, ప్రభాతవార్త:** మునుగోడులో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందంటూ బిజెపిని అభాసుపాలు చేసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన డ్రామాను కోర్టు తిరస్కరించటంతో కేసిఆర్ డ్రామాలు ప్రజలకు అర్థమౌతున్నాయంటూ బిజెపి ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. శుక్రవారంనాడు జోగిపేటలోని జోగినాథ చౌరస్తాలో బిజెపి నాయకులు కేసిఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేసి, కేసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మునుగోడులో బిఆర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసినా, ఎన్ని కుయుక్తులు పన్నినా గెలిచేది బిజెపియేనని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట పట్టణ బిజెపి అధ్యక్షులు సయ్యసాయి, ప్రధాన కార్యదర్శి సుమన్, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, నాయకలు జగన్నాథం, అర్జున్, సాయి, అల్లాదుర్గం మండల అధ్యక్షులు ఆనంద్‌శర్మ, శివచందర్, రమేష్, సాయిలుగౌడ్, అభిలాష్, క్రిష్టాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన నోడల్ అధికారి

**నాగల్‌గిద్ద, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు, ముక్తాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను మండల నోడల్ అధికారి భాస్కర్ పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల నోడల్ అధికారి, స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రిసోర్స్ పర్సన్ఎస్ రమేష్, సీఆర్పీ ప్రభసింగ్‌లతో కలిసి పాఠశాలకు చేరుకుని తరగతి గదులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యా ప్రమాణాల మెరుగకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబుశెట్టి, ఉపాధ్యాయులు సంగమేశ్వర్ ఉన్నారు.

## నేడు జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**న్యాల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 29వ తారీఖున ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యను అందుకునేందుకు చేరిన విద్యార్థులకు ఆహ్వానం పలికే కార్యక్రమం ఆనందోత్సవాలతో నిర్వహించుకునేందుకు విద్యార్థులు సన్నద్ధమయినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉదయం10.30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రకటిప్చారు.

## ఫుడ్ సైన్స్‌లో అపార అవకాశాలు

-హోమ్ సైన్స్ పూర్వ డీన్ విజయా భాదర్

**పటాన్‌చెరువు, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హోమ్ సైన్స్ పూర్వ డీన్ ప్రొఫెసర్ విజయ ఖాదర్ అన్నారు. శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, డైరెక్టరేట్ ఆఫ్ఎక్సటర్నల్ రిలేషన్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి విజయ ఖాదర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా విభాగాన్ని ఎంపికి చేసుకుని రాణించాలన్నారు. విద్యార్థుల కేరీర్‌ను ఎలా మలచుకోవాలి, పరిశోధన అవకాశాలు, ఔషద, రసాయన పరిశ్రమలలో ఫుడ్ సైన్స్, టెక్నాలజీ నైపుణ్యాలను ఎలా అన్వయిస్తారు అనే అంశాలపై వివరించారు. స్వయం ఉపాధి చేపట్టి సలువుగా రాణించే అవకాశాలు ఈ రంగంలో ఉన్నాయని గుర్తు చేశారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఉమామేశ్వరి, కేరీర్ గౌడెన్స్ సెల్‌కు చెందిన కేరియల్ ఫుల్ ఫిల్‌మెంట్ అధికారి డాక్టర్ రమాకాంత్ బాల్ , డాక్టర్ అజయన కుమార్ స్వర్ణాకర్, డాక్టర్ జి నిహారిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముద్ధచర్మ వ్యాధి నివారణకు టీకాలు

**కౌడిపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కౌడిపల్లి మండలం మహమ్మద్‌నగర్ తండాలో పశువైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం లంపిస్కిన్‌వ్యాధి నివార ణకు టీకాలను పశువులకు వేసినారు. ఈ సందర్భంగా పశువైద్యసహాయకులు చెన్నయ్య మాట్లాడుతూ మన మండలంలో ఇప్పటికైతే ఎక్కడ కూడా లంపిస్కిన్ వ్యాధి లక్షణాలు లేవని అయినప్పటికీ ముందు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ పశువులకు లంపిస్కిన్ టీకాలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జెవిఓ కృష్ణకుమార్, రైతులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రగడ శ్రీనివాసులు

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రగడ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిల చేతుల మీదుగా రగడ శ్రీనివాసులుకు నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**వెల్దండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** విద్యుత్ సబ్‌స్టేషన్ కల్వకుర్తి 132 కేవీ యందు నిర్వహణ పనులు చేపడుతున్నం దున వెల్దండ మండల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్దండ మండల పరిధిలోని విద్యుత్ సరఫరా అయ్యే 33 కేవీ వెల్దండ, పెద్దాపూర్‌కు సప్లయ్ నిలిపివేయబడటంతో వెల్దండ, పెద్దాపూర్, రాచూర్, కుప్పగండ్ల గ్రామాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుంద న్నారు. దీనికి ప్రజలందరు సహకరించాలని ఏఈ గోపాల్ కోరారు.

## భారత్ జోడో యాత్రకు బయలు దేరిన పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణులు

**పెబ్బేరు రూరల్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి అడుగుపెట్టి దేవరకద్ర సమీపాన వస్తున్న భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకు నేడు భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం నాయకులు తదితరులు బయలుదేరారు.

## అదనపు జేసీ ఆశీశ్ సంగ్వాన్‌ను సన్మానించిన కొత్తకోట మున్సిపల్ చైర్మెన్ సుకేషిని విశ్వేశ్వర్

**వనపర్తి ప్రతినిధి(కొత్తకోట),అక్టోబర్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు తీసుకొని ఏడాది పూర్తైన సందర్భంగా కొత్తకోట మున్సిపల్ చైర్మెన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ లు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆశీశ్ సంగ్వాన్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రతినిధుల సహకారం తో వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అదనపు జేసీ ఆశీశ్ సంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పల్లెప్రకృతివనంను సందర్శించిన కలెక్టర్ శరత్

**చౌటకూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని పల్లెప్రకృతివనంను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ శుక్రవానం నాడు సందర్శించడం జరిగింది. ఈ సందర్శణలో భాగంగా నిర్వహణపట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేస్తే ప్రజలు సేద తీర్చు కోవచ్చని సూచించారు. ఈ పల్లె ప్రకృతివనం జాతీయ రహదారి ప్రక్కన ఉన్నందువలన గ్రామ మహిళా సంఘం ద్వారా టీ పాయిం ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పల్లెప్రకృతి వనాల్లో మొక్కలు దగ్గరగా నాటి వనం అభివృద్ధి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రాజర్షి షా (స్థానిక సంస్థలు). వీరారెడ్డి (రెవెన్యూ), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డిపివో సురేష్ మోహన్, జిల్లా పరిషత్ సిఈఓ ఎల్లయ్య, మండల ప్రత్యేకాధికారి వామనరావు, ఆర్‌డిఓ అంబదాస్, డిఎల్‌పివో స తీష్‌రెడ్డి, తాహసిల్దార్ కిష్టయ్య, ఎంపిడీవో మధులత, మణికు మార్, ప్లాంటేసన్ మేనేజర్ ఏపివో సంతోష్, ఈసి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



పల్లె పకృతివనాన్ని పరిశీలించి వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ శరత్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**జిన్నారం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన జిన్నారంతో పాటు మండలంలోని సోలక్‌పల్లి, ఊట్ల, నల్తూర్, వావిలాల గ్రామాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి రైతులు లబ్దిపొందాలని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2060, బి గ్రేడ్ ధాన్యానికి 2040 రూపాయల చొప్పున రైతులకు చెల్లించేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీ చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలతో రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు జనార్దన్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, ఖదీర్, లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు లావణ్య నరేశ్, వెంకటేశం గౌడ్, స్వాతి ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ దశరథ్, ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ విదేశాలలో భారతదేశ ఖ్యాతిని తెలియజేయాలి

బి వి రంగారావు

**గుమ్మడిదల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ప్రముఖ వ్యవసాయరంగ వ్యాపారవేత బి వి రంగారావు కుటుం సభ్యులతో కలిసి 7వ, 8వ తరగతి విద్యార్థులకు తెలుగు ఆంగ్లము డిక్షనరీలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి కోరిక మేరకు విద్యార్థులకు సౌకర్యార్థం అదనపు గదులను నిర్మించి ఇవ్వడానికి రంగరావును కోరారు. అనంతరం ఆయన స్పందిస్తూ నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తానని తెలపడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా భాష అభివృద్ధి చెందాలని ముఖ్య ఉద్దేశంతో ప్రతి విద్యార్థి స్థానిక భాషతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని కూడా అభ్యసించి ఉన్నత శిఖరాలు అవరోధించాలని అలాగే ప్రతి ఏటా తమ కుటుంబం తరుపున విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను అందివ్వడానికి అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగరావు, కుటుంబ సభ్యులు ఉషా, స్వాతి, ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, రాచంద్రారెడ్డి, స్వామి, అనంతరెడ్డి, బుచ్చిరెడ్డి, రాధారెడ్డి, రత్నమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం కెవిపిఎస్

**కంగ్టి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కంగ్టిలో శుక్రవారం నాడు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కంగ్టి మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కోటారి నర్సింలు హాజరై మాట్లాడుతూ కెవిపిఎస్ 1998, అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన, లక్ష్యసాధనకోసం ఏర్పడిందని కెవిపిఎస్ ఏర్పడిన నాటి నుండి అనేక సమర సుశీల ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సబ్‌ప్లాన్ చట్టం, కులాంతర వివాహితులకు 2.50 లక్షల ప్రోత్సాహం పెంచుతూ జీవో నెంబర్ 12 దళితులకు 2 ఎకరాల స్మశాన వాటిక స్థలం కోసం జివో 1235 దళితులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని జీవో నెంబర్ 342 ఎస్ఎమ్‌హెచ్ కాలేజి హాస్టల్ష విద్యార్థులకు 500 పాకెట్‌మనీ వంటి అనేక విజయాలను కెవిపిఎస్ సాధించిందన్నారు. కెవిపిఎస్ ఏర్పడినప్పటినుండి అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి, ఛాంపియన్గా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేస్తూ ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తున్నదని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, కార్మిక హక్కుల నున కాలరాస్తూ, వారికున్న హక్కులను తొలగిస్తున్నదని, బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, దళితులకు రిజర్వేషన్లు ఉండొద్దని భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని తీసుకురావాలని ఆర్ఎస్ఎస్ కనుసనల్లో నడిచే బిజెపి ప్రభుత్వం ప్రయత్నిం చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు హెచ్ దాసు, కెవిపిఎస్ నారాయణఖేడ్ నాయకులు, సంజీవ్ కుమార్, టి రాజ్‌కుమార్, కంగ్టి మండల కెవిపిఎస్ కార్యక్తలు రాహుల్, అరుణ్, మధు,సాయిలు, సంగ్రాం, అమర్, విఠల్, విజయ్‌కుమార్, బాబు, శ్రమంత్, పండిత, సందిఫ్, శ్రీకాంత్, సమంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చేపడుతున్న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డితో శ్రీకాంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పాలిస్తున్న పార్టీ, మరోవైపు రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ పాలనలో అవినీతి దోపిడి నిరంకుశ విధానాలతో హరిజన గిరిజన, బడుగు వర్గాలను మోసం చేస్తూ ప్రశ్నించే గొంతుల హక్కులను గొంతు నొక్కుతూ కుటుంబ రాజ్యాన్ని స్థాపించి ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యస్థలను తుంగలో తొక్కుతున్న కేసీఆర్ పాలనకు తుది ముట్టించ్చే వరకు విశ్రమించకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**వనపర్తి టౌన్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గృహ సంక్షేమ అధికారి కి సూచించారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వాతావరణానికి అనుకూలంగా వేడి వేడి భోజనం తయారు చేసి అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తో మాట్లాడుతూ మీరు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. మీ తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి మీ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలన్నారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి మాధవి, ఫోర్త్ క్లాస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జూదరులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## చాల్కిలో 15 మంది జూదరుల అరెస్టు

-96వేల నగదు స్వాధీనం

**న్యాల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రహస్యంగా జూదం ఆడుతున్న జూదగ్రస్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ వినయ్ కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నా యి. మండలంలోని చాల్కి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు తెలుసుకున్న ఎస్ఐ వినయ్‌కుమార్ తన సిబ్బందితో శుక్రవారం తెల్లవారు జాము3 గంటల ప్రాంతంలో జూదగృహంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 15మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 95వేల 930 రూపాయల నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.

## కార్మికుల సంక్షేమానికి సిఐటియు పోరాటం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య



మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాజయ్య

**పటాన్‌చెరువు, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమం కోసి సిఐటియు నిరంతర పోరాటం చేస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బి పరిశ్రమలో సిఐటియు మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ డిసెంబరు 21 నుంచి 23వ తారీఖులలో సిద్దిపేటలో సిఐటియు రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు, కార్మికుల సమస్యలపై మహాసభలో చర్చిస్తారని, అందుకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఐటియు జనరల్ సెక్రటరీ వివిఎస్ రాజు, టి శ్రీనివాస్, సుధాకర్, ఏడుకొండలు, లఖన్, లక్ష్మణ్, శ్యామ్, విఠల్, శంకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దేశ శ్రేయస్సు కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్

**రామచంద్రాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** దేశ శ్రేయస్సు కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపడుతున్నట్లు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2న పటాన్‌చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా శుక్రవారం రామచంద్రాపురం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రలో పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. బీజేపీ, కేంద్ర ప్రభుత్వంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా టీఆర్ఎస్ ప్రభుత్వం మారుస్తుందని ధ్వజమెత్తారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జనరల్ సెక్రెటరీ ఈశ్వర్‌సింగ్, సంగారెడ్డి మైనార్టీ చైర్మన్ హబీబ్ జానీ, మాజీ సర్పంచ్ జయమ్మ, శాంతమ్మ, సతీష్ గౌడ్, రాంచందర్ గౌడ్, శ్రీరాములు, పీటర్, నరేష్, మీరజ్, అజారుద్దీన్, నవీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపూరంలో ఘనంగా సదర్ వేడుకలు

పాల్గొన్న కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ, సండే మార్కెట్‌లో సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లకురుమ సంఘం సహకారంతో నిర్వహించిన సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సదర్ సమ్మేళన కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్బంగా నిర్వహించిన గోపూజ, కృష్ణుడి పూజలో ఆమె పాల్గొన్నారు. దున్నపోతులకు ఆడించిన గొల్ల కురుమ సభ్యులకు కార్పొరేటర్ సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ నగర్ కాలనీ పలు గొల్ల, కురుమ కులస్థుల నివాసాల వద్ద ఏర్పాటు చేసిన సదర్ కార్యక్రమాల్లో కార్పొరేటర్ పుష్పనగేష్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్‌కు గొల్లకురుమలు ఘనంగా సన్మానించారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

**హత్నూర, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** హత్నూర మండలం గోవిందరాజుపల్లిలో పెద్దల సమక్షంలో సర్వే నెంబర్ 5 లోని ఏడు ఎకరాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పల్లె పకృతి వనం చిల్డ్రన్ పార్క్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం కేటాయించిన స్థలంలో భూ కబ్జాలకు పాల్పడుతున్న మాజీ ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని, అట్టి భూమిలో ప్రభుత్వానికి సంబంధించినదిగా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా పరిరక్షించాలని ప్రభుత్వ భూములను ప్రైవేలు వ్యక్తుల దగ్గర కొనుగోలు చేసినట్టు తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవానలి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండమీది రాజు, బాలయ్య, శ్రీశైలం, శంకరయ్యర, లతీఫ్, కృష్ణ, సాయి కుమార్ గౌడ్, రాములు, సాయిలు, భారతీయ అశోక్, షేక్ అయ్యా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంటల బాలరాజు అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని, ఏ మాత్రం అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర శ్రీను, తంబాలు, గంటల శ్రీకాంత్, ఫౌండేషన్ సభ్యులు కొండల్, మహేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



పూరి జగన్నాథ్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దృశ్యం

## ఘనంగా పూరి జగన్నాథ్ ఆలయ వార్షికోత్సవం

**జిన్నారం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలోని పూరి జగన్నాథ్ ఆలయ 4వ వార్షికోత్సవాన్ని శుక్రవారం కాలనీ వాసులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనలు అందచేసి తీర్థప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## హద్నూర్‌లో రుద్రాభిషేకం పూజలు

**న్యాల్‌కల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి, కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మాసం రోజుల పాటు గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన హనుమాన్ ఆలయ కమిటి అధ్యక్షులు దప్పూర్ సంగారెడ్డి, దప్పూర్ సిద్దారెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ పూజారి సిద్దయ్యస్వామి మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు స్వామి వారు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

## కేతకి ఆలయానికి ప్రత్యేక బస్సులు

**ఝరాసంగం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర్ స్వామి వారి ఆలయానికి జహీరాబాద్ డిపో నుంచి ప్రత్యేకంగా ఆర్టీసి బస్సును నడుపుతున్నట్లు ఆలయ ఇఒ శశిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్తీక మాసంలో శివుడిని పూజిస్తే మోక్షం దక్కుతుందని భక్తుల ప్రగాడ నమ్మకం. జహీరాబాద్ డిపో నుంచి బయలు దేరే బస్సు ఝరాసంగం ఆలయం గుండా రాయికోడ్ చౌరస్తా వరకు వెళ్లి తిరిగి ఆలయం గుండా జహీరాబాద్ డిపోకు బస్సు చేరుకుంటుందన్నారు. నిత్యం ఉదయం7.45 గంటలకు, 10.30గంటలకు, మధ్యాహ్నం 1గంటకు, సాయంత్రం 4.30 గంటలకు, 5.30గంటలకు డిపో నుంచి బస్సులు నడుస్తాయన్నారు. బస్సులను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని శశిధర్ సూచించారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన సిడిసి చైర్మన్

**ఝరాసంగం, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని కక్కరవాడ మాజీ సర్పంచ్ భోజిరెడ్డిని సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్ పరామర్శించారు. శుక్రవారం సిడిసి చైర్మన్ కక్కరవాడ గ్రామానికి చేరుకుని భోజిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడగితెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు పి సంగమేశ్వర్, సర్పంచ్ బి జగదీశ్వర్, కేతకి ఆలయ కమిటి మాజీ చైర్మన్ బస్వరాజ్ పాటిల్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ బాబా, నాయకులు సంతోష్‌పాటిల్, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సింలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ సత్తా చాటాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి, ఊర్కొండ, వంగూరు మండలాల్లోని వివిధ పాఠశాలలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మండల అధ్యక్షులు పాండయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యద ర్శి బాలరాజు, ప్రధాన కార్యదర్శి నెహ్రూప్రసాద్, టీఎస్ యూటీఎఫ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## చేపల పెంపకంతో ఆర్థిక పరిపుష్టి

**వెల్దండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** చేపల పెంపకంతో ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని మత్స్యకార సహకార సంఘం సభ్యులు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ శివారులోని ఫ్లీరకుంట, శేరి కుంటలు ఇటీవల కురిసిన వర్షాలకు నిండటంతో మత్స్యకార సహకార సంఘం సభ్యులు ప్రభుత్వం అందించిన చేప పిల్లలను చెరువుల్లో వదిలారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు మదనమోని మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మొక్తాల కృష్ణయ్య, డైరెక్టర్లు శానమోని వెంకటయ్య, మొక్తాల కేశవులు, బొల్లు రాఘవేందర్, రమేష్, చెన్నయ్య, సత్యనారాయణ, రామచంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారణ

**పెబ్బేరు,అక్టోబర్ 28 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధిలో శుక్రవారం స్వాములు మాల దారణ చేశారు. ఆలయంలో గురు స్వాములు దాదాపు 40 మంది స్వాములు మాల ధారణ గావించారు. అయ్యప్ప బాల మొదటగా వేసుకున్న కన్నె స్వాములకు గురుస్వాములు పలు సూచనలు చేశారు. మాల ధారణ సమయంలో 41 రోజులు కఠినంగా నియమాలను పాటించాలని వారు సూచించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో వారు అనుకున్న పనులు కుటుంబంలోని పెద్దలు వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు అన్ని సజావుగా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో జరుగుతాయని వారు స్వాములకు సూచనలు చేశారు. కార్తీకమాసంలో మాలలు ధరిం,ఇ అయ్యప్ప స్వాములు మండల పూజకు శబరిమల కు చేరుకుంటారని వారు ఈ సందర్భంగా తెలిపారు. గురుస్వాములు గోపి స్వామి, వెంకటేష్ స్వామి, కిషోర్ స్వామి, శ్రీను స్వామి తదితరులు ఉన్నారు.

## మురుగు కాల్వను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ బోజిరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం అండర్ గ్రౌండ్ మురుగు కాల్వల పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పనులు నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఆసీఫ్, హమీద్, ఆనంద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



అండర్ గ్రౌండ్ మురుగు కాల్వ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం